ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.11.2025 సమయం: 1230 గంటలు

ముఖ్యాంశాలు

1. మన దేశం సాంకేతికతకు వినియోగదారు దశ ను దాటి సాంకేతిక తా పరివర్తనకు నాయకత్వ స్థానంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. తెలంగాణాలో రంగారెడ్డి జిల్లా మీర్జాగూడా వద్ద ఈ ఉదయం ఆర్.టి.సి బస్సును ట్రక్కు ఢీకొన్న ప్రమాదంలో 19 మంది మరణించారు. పలువురు గాయపడ్డారు.

3. బీహార్లో శాసనసభ ఎన్నికల మొదటి విడత పోలింగ్కు ఒకరోజే గడువు మిగలడంతో ప్రచారం తీవ్ర స్థాయికి చేరింది.

4. ఆఫ్ఘనిస్థాన్ ఉత్తర ప్రాంతంలో గత రాత్రి రిక్టర్ స్కేల్ పై 6.3 తీవ్రతతో సంభవించిన శక్తివంతమైన భూకంపం వల్ల పది మరణించారు. మరో 260 మంది గాయపడ్డారు.

PM ESTIC 2025

మన దేశం సాంకేతికతకు వినియోగదారు దశ ను దాటి సాంకేతిక తా పరివర్తనకు నాయకత్వ స్థానంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు . కొత్త ఢిల్లీలోని భారత మండపంలో ఈరోజు ఎమర్జింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ కాంక్లేవ్ ను ప్రారంభించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ సాంకేతిక పరిజ్ఞాన ప్రగతి సాధారణ స్థాయిలో లేదని , అసాధారణంగా ఎదిగిందని మోదీ వివరించారు దేశంలో ఆవిష్కరణ రంగాన్ని ఆధునికరించి సరళతర పరిశోధనపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందని ప్రధానమంత్రి తెలియజేశారు . దేశంలో ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను మనం సృష్టిం చడం కోసం పనిచేస్తున్నామని నరేంద్ర మోడీ వివరించారు.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి దేశంలో పరిశోధనా అభివృద్ధి రంగానికి భారీ ఊతం కల్పించేందుకు లక్ష కోట్ల రూపాయల విలువైన పరిశోధనా, అభివృద్ధి, ఆవిష్కరణ నిధిని ప్రారంభించారు. ప్రైవేట్ రంగం ద్వారా జరిగే పరిశోధనా, అభివృద్ధికి ఈ పథకం తోడ్పాటును అందిస్తుంది.

ఎన్.ఎస్.డి.

UPDATE- TELANGANA ACCIDENT -19 DEAD

తెలంగాణాలో చేవెళ్ళ సమీపంలో మీర్జాగూడా - ఖానాపూర్ రహదారిపై ఈ ఉదయం వికారాబాద్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఆర్.టి.సి బస్సును ట్రక్కు ఢీకొన్న ప్రమాదంలో 19 మంది మరణించారు. ట్రక్కు ఒక ద్విచక్ర వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో అదుపు తప్పి బస్సుపైకి దూసుకుపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఎక్కువమంది తీవ్రంగా గాయపడటం వల్ల మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం వుందని సీనియర్ పోలీసు అధికారి మా విలేకరితో చెప్పారు. 19 మృతదేహాలను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయపడిన మరో 20 మందిని ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. బస్సు ప్రమాదానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సచివాలయంలో కంట్రోల్ రూమును ఏర్పాటు చేసింది. కంట్రోల్ రూమ్ నెంబర్లు 9912919545, 9440854433. తక్షణం క్షతగాత్రులకు వైద్య చికిత్స సదుపాయం

కల్పించాలని, అత్యవసర వైద్య బృందాలను ప్రమాద స్థలానికి తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ఎమ్.ఎస్.ఎల్

REV. PREZ VP PM-EX GRATIA

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ప్రమాదం పట్ల దిగ్భ్రాంతిని, మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. ప్రమాదం దురదృష్టకరమని పేర్కొంటూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను కోల్పోయి తీవ్ర వేదనలో వున్న వారికి మనోధైర్యం కలగాలని ఉపరాష్ట్రపతి తమ సందేశంలో తెలిపారు.

ఎన్.ఎస్.డి.

పీఎం exgratia

రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం  పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు , గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున సహాయం ప్రకటించారు.

ఎన్.ఎస్.డి.

PREZ – UTTARAKHAND

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డెహ్రాడూన్ లో ఈరోజు ఉత్తరాఖండ్ శాసనసభ ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తారు. రాష్ట్రం ఏర్పడి 25 ఏళ్లు అయిన సందర్భంగా రెండు రోజుల పాటు శాసనసభ ప్రత్యేక సమావేశాలు జరుగుతున్నాయి. గత 25 ఏళ్లలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని గురించి భవిష్యత్తులో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి ప్రధానంగా సభలో చర్చిస్తారు. మూడు రోజుల పర్యటనకు రాష్ట్రపతి నిన్న ఉత్తరాఖండ్ చేరుకున్నారు. ద్రౌపది ముర్ము ఈరోజు నైనితాల్ రాజ్ భవన్ 125 ఏళ్ల ఉత్సవంలోనూ పాల్గొంటారు.

ఎన్.ఎస్.డి.

బీహార్ క్యాంపెయిన్

బీహార్లో శాసనసభ ఎన్నికల మొదటి విడత పోలింగ్కు ఒకరోజే గడువు మిగలడంతో ప్రచారం తీవ్ర స్థాయికి చేరింది. రేపు సాయంత్రం ప్రచారం ముగియనుండగా ఎన్ డి ఏ,మహా కూటమికి చెందిన పలువురు ప్రముఖ నాయకులు ఉధృతంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. కాగా రెండో విడత పోలింగ్కు కూడా నేటి నుంచి ప్రచారం రూపందుకుంది. ఎన్నికల ప్రచార సభలతో పాటుగా సామాజిక మాధ్యమాల్లోనూ నాయకులు ప్రచారం సాగిస్తున్నారు. బిజెపి సీనియర్ నాయకులు,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పట్నాలో నిన్న 2 బహిరంగ సభల్లో ప్రసంగించడంతో పాటు ఒక భారీ రోడ్ షో చేశారు. ఈరోజు కూడా కతిహార్, సహర్స లలో ప్రధానమంత్రి ఎన్నికల ప్రచారం చేయనున్నారు. బిజెపి మరో సీనియర్ నాయకుడు , హోం మంత్రి అమిత్ షా కూడా ఈరోజు శోహర్, సీతా మరి, మధుబనిల్లో ఎన్నికల ప్రచార సభల్లో ప్రసంగిస్తారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఎంపి ప్రియాంక గాంధీ సహర్సలో పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయనున్నారు. మహాకూటమి నేత, ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి ప్రసాద్ యాదవ్ 15 సభల్లో పాల్గొంటారు.

ఎన్.ఎస్.డి.

## DAY AFGHAN - QUAKE

ఆఫ్ఘనిస్థాన్ ఉత్తర ప్రాంతంలో గత రాత్రి రిక్టర్ స్కేల్ పై 6.3 తీవ్రతతో సంభవించిన శక్తివంతమైన భూకంపం వల్ల పది మరణించారు. మరో 260 మంది గాయపడ్డారు. తెల్లవారుజామున దేశ వివిధ ప్రాంతాల్లో భూకంపం సంభవించిందని ఆఫ్ఘనిస్తాన్ జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ తెలిపింది. మజరి షరీఫ్ సమీపంలోని ఖోమ్ భూకంప కేంద్రంగా వుందని తెలిపింది. పలువురు క్షతగాత్రులకు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స చేసి, ఇళ్లకు పంపించి వేసినట్లు అధికారులు తెలిపారు. భూమిలోపల 23 కిలోమీటర్ల అడుగున ప్రకంపనల కేంద్రం వుందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ ఆఫ్ ఇండియా ధృవీకరించింది. ఉజ్బెకిస్తాన్, తజెకిస్తాన్, పాకిస్తాన్ లలో కూడా ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొంది.

ఎన్.ఎస్.డి

TRUMP: NUCLEAR TESTING

అణ్వాయుధాలను పరీక్షిస్తున్న దేశాల్లో పాకిస్తాన్ కూడా ఉందని అమెరికా అధ్యక్షుడు డునాల్డ్ ట్రంప్ చెప్పారు. నిన్న ఒక టీవీ ఛానల్ లో మాట్లాడుతూ ఆయన... రష్యా, చైనా, ఉత్తర కొరియా, పాకిస్తాన్ అణ్వాయుధ పరీక్షలు నిర్వహిస్తున్నాయని అన్నారు. ఇటీవల కాలంలో ఇతర దేశాలు జరుపుతున్న పరీక్షలను ఆయన ప్రస్తావిస్తూ... అమెరికా కూడా తమవైన అణ్వాయుధాలను పరీక్షిస్తుందని అన్నారు. ఇతర దేశాలు అణ్వాయుధాలను పరీక్షిస్తున్నప్పుడు అమెరికా చూస్తూ ఊరుకోదని ట్రంప్ సమర్థించుకున్నారు.

ఎన్.ఎస్.డి.

UK train Stabbing suspect

కేంబ్రిడ్జ్ షైర్ లోని హంటింగ్ డన్ రైల్లో నిన్న 11 మంది కత్తిపోట్లకు గురైన ఘటనలో పీటర్ బరోకు చెందిన 32 ఏళ్ళ యువకుడు అనుమానితునిగా తెల్చారు. ఈ దాడిని అడ్డుకోబోయిన రైలు ఉద్యోగి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిన్న 35 ఏళ్ల యువకుడ్ని అరెస్టు చేయగా అతని ప్రమేయం లేదని తెలిశాక విడుదల చేశారు. కొత్తగా గుర్తించిన అనుమానితుడి నుంచి కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతడు తప్ప వేరే ఎవరు కావడానికి వీల్లేదని తెలిపారు.

ఎన్.ఎస్.డి.

FM -Bahrai Visit

బహ్రెన్ విదేశాంగ మంత్రి అబ్దుల్లతీఫ్ బిన్ రషీద్ అల్జయాని మనదేశంలో రెండు రోజుల పర్యటన కోసం గత రాత్రి కొత్త ఢిల్లీ చేరుకున్నారు. తమ పర్యటనలో ఆయన మన విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ తో సమావేశం కారున్నారు. ఇరువురు నేతలు ఐదవ ఇండియా బహ్రెన్ హై జాయింట్ కమిషన్ సమావేశానికి సహాధ్యక్షత వహిస్తారని విదేశాంగ శాఖ సామాజిక మాధ్యమంలో తెలిపింది.ఇండియా బహ్రెన్ సంబంధాలలో సానుకూల పరిణామాలకు ఈ పర్యటన దోహదపడుతుందని ఆ ప్రకటనలో పేర్కొంది.

ఎస్.ఎస్.డి.

RAJASTHAN - ROAD ACCIDENT

రాజస్తాన్ లో ఫాలోడి జిల్లాలో నిన్న సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 15 మంది అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మటోడా సమీపంలో భారత్ మాల ఎక్స్ ప్రెస్ వేలో ఒక టెంపో ట్రావెలర్ ఆగి వున్న ట్రక్కును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం ధాటికి వాహనం పూర్తిగా నుజ్జునుజ్జు అయిపోగా, పలువురు ప్రయాణికులు అందులో చిక్కుకుపోయారు. ప్రధానమంత్రి ఈ ప్రమాద ఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి సహాయనిధి నుంచి మృతుల కుటుంబాలకు 2 లక్షలు, గాయపడిన వారికి 50 వేల రూపాయల సహాయం అందించారు.

ఎస్.ఎస్.డి.

IMD weather

అండమాన్ నికోబార్ దీవుల్లో ఈరోజు ఉరుములు , మెరుపులు, బలమైన ఈదురుగాలతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడ, రాజస్థాన్ ,పశ్చిమ మధ్యప్రదేశ్ లలో అక్కడక్కడా ఉరుములు , మెరుపులతో కూడిన ఒక మాదిరి వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.

ఎస్.ఎస్.డి.

**SHUKLA MP-II 03.11.2025**

**UK TRAIN STABBING SUSPECT**

A 32-year-old man from Peterborough is the sole suspect in a stabbing attack on a Doncaster London King’s Cross train that stopped in Huntingdon, Cambridgeshire. Eleven people were injured, with one staff

member in life-threatening condition after heroically trying to stop the attacker. A previously arrested 35-year-old man was released after being wrongly identified. Police recovered a knife and confirmed no other suspects are sought. Train driver Andrew Johnson diverted the train to a platform, enabling a rapid emergency response. Witnesses described scenes of chaos and bravery as passengers and staff helped the injured.

**NANDINI/NET/0745**

**BHUPENDRA DP-II**
**03.11.2025**
**DAY AFGHAN - QUAKE**

Ten people have died and 260 people injured after a powerful earthquake with a magnitude of 6.3 struck northern Afghanistan last night.

According to the Afghanistan National Disaster Management Authority, earthquake occurred in the wee hours and shook multiple regions, including the country's northwestern, central, western, northern, north-eastern, and eastern zones. The epicenter of the quake was reported in Kholm, near the city of Mazar-i-Sharif, where most of the damage occured. Authorities said many of the injured were treated and later discharged from the hospitals.

The National Centre for Seismology of India has confirmed that earthquake had a depth of 23 kilometres. The tremor were also felt in Uzbekistan, Tajikistan, and Pakistan. The US Geological Survey has issued an orange alert, indicating that the disaster is potentially widespread. Afghanistan frequently experiences deadly earthquakes due to its location along major fault lines. A magnitude 6.0 quake in eastern Afghanistan near the Pakistan border killed more than two thousand 200 people in 31st August of this year.

**<><><>**

**RUPESH/NET/1014**

**BHUPENDRA:: KAMINI DP-I**

**03.11.2025**

**MURUGAN-SIR**

Union Minister of State for Information and Broadcasting Dr L Murugan has said that Special Intensive Revision of electoral rolls are necessary for Tamil Nadu. The Minister said the SIR exercise has started in the State from today. Speaking to media in Chennai, the Minister said, the revision process includes identifying double voters, the names of the deceased and some other relevant information of voters.

He highlighted that more than six lakh additional and fake voters were found during the Bihar Special Intensive Revision Process. Terming it a welcome move, he said, every voter can exercise their franchise with dedication. He accused the ruling DMK and demanded CBI inquiry into the allegations of job cheating and paddy procurement.

**<><><>**

**Joy/Chennai/MAIL/1144 HRS**

**BHUPENDRA DP-II**

**03.11.2025**

**TRUMP: NUCLEAR TESTING**

US President Donald Trump has said that Pakistan is among the countries that have been actively testing nuclear weapons. Speaking to a TV channel yesterday, Mr. Trump claimed that Russia, China, North Korea, and Pakistan, are conducting nuclear tests.

He said that US will resume its own nuclear testing, citing recent tests by other countries. He argued that America should not be the only nation to stop testing when others are continuing with testing. He claimed that US possesses more nuclear weapons than any other country. He said that US has discussed denuclearisation efforts with Russia and China.

Recently, Mr. Trump announced the immediate resumption of nuclear weapons testing after more than 30 years, calling it appropriate, citing Russia's recent trials of advanced nuclear-capable systems. Meanwhile, Russian President Vladimir Putin signed a law terminating the already defunct plutonium disposal agreement with the US, which had been aimed at limiting the production of nuclear weapons-grade material.

<><><>

**RUPESH/NET/1136**

**BS DP-I**

**03.11.2025**

**REV. PREZ VP PM-EX GRATIA**

**President Droupadi Murmu, Vice President CP Radhakrishnan, and Prime Minister Narendra Modi have expressed grief over the loss of lives due to a tragic road accident in Rangareddy district of Telangana. In a social media post, the President termed the mishap unfortunate and prayed for the speedy recovery of the injured.**

**Vice President CP Radhakrishnan also called the accident distressing and expressed his thoughts with the affected people and their families during this difficult time.**

Meanwhile, Prime Minister Narendra Modi announced an ex-gratia of two lakh rupees from Prime Minister's National Relief Fund to the next of kin of each deceased. The injured would be given 50 thousand rupees.

**<><>BHANU/1147**

**SHUKLA MP-I 03.11.2025**

**RAJASTHAN - ROAD ACCIDENT**

In Rajasthan, 15 people were killed on the spot and two others injured seriously in road accident in Phalodi district yesterday evening. The incident occured when a Tempo Traveller crashed into a stationary truck on

the Bharatmala Expressway near Matoda. The impact was so severe that the vehicle was completely crushed, trapping the passengers inside. Police and local residents carried out rescue operations. The injured were rushed to Jodhpur’s MDM Hospital through a green corridor. All victims are said to be members of a family from Jodhpur’s Surasagar area, returning from the Kolayat fair.

Prime Minister Narendra Modi has expressed grief over the loss of lives in the tragedy. Prime Minister has also announced an ex-gratia of 2 lakh rupees from the Prime Minister's National Relief Fund for the next of kin of each deceased and 50 thousand rupees for the injured.

**CB/JITENDRA DWIVEDI/JAIPUR/MAIL/0735**

**SHUKLA :: AARTI** **MP-I**

**03.11.2025**

**PREZ - UTTARAKHAND**

President Droupadi Murmu will address a two-day special session of the Uttarakhand Legislative Assembly in Dehradun today, marking the silver jubilee of the state’s foundation. All preparations for the session have been completed. More details from our correspondent:

**V/C- SAKSHI**

***The special session will focus on Uttarakhand’s spiritual and cultural heritage, its 25-year development journey, and the prospects for the future. Discussions will center on the state’s progress and its roadmap for the years ahead.***

***Before the President’s address, the Governor, Chief Minister, Speaker of the Assembly, and Leader of the Opposition will deliver welcome speeches.***

***Elaborate security arrangements have been put in place for***

***the President's visit.***

***It may be recalled that President Murmu arrived in Uttarakhand yesterday on a three-day visit. Today, she will also attend the ceremony marking 125 years of the Nainital Raj Bhavan. The President will also participate in various programs organized in Nainital tomorrow. Sakshi Singh, Akashvani News, Dehradun.***

**SAKSHI SINGH, DEHRADUN, MAIL, 0733 HRS**

In Telangana, the number of deaths in the accident on Mirjaguda-Khanapur road near Chevella, rose to 19. The accident occurred this morning on the Vikarabad–Hyderabad part of the road, when a truck reportedly rammed into an RTC bus while attempting to overtake a two-wheeler.

According to Vikarabad senior police officer, who rushed to the spot, informed our correspondent that the number of dead may increase further. 19 bodies were shifted to the nearby Area hospital. 20 more persons injured have been shifted to nearby hospitals.

The state government has set up a Control room on Bus Accident at Secretariat in Hyderabad. The numbers are 9912919545 and 9440854433.

Chief Minister Revanth Reddy directed officials to provide medical assistance on war footing and special medical teams have been rushed to the site. ---MSL